క్లుప్తంగా

విద్యాశాఖ మంత్రిని నియమించాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

నిజామాబాద్‌అర్బన్‌: రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్‌ చేశారు. గురువారం నగరంలోని గిరిరాజ్‌ ప్రభుత్వ కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక చట్టాలు, నిర్ణయాలపై విద్యార్థులకు వివరించారు. విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్‌చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నసీర్‌, వినయ, శ్రావణి, అర్చన, తనూజీ, నవీన్‌,రమ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



తయారు చేసిన ప్రదర్శనలతో విద్యార్థులు

నిజామాబాద్‌అర్బన్‌: నగరంలోని సెయింట్‌ జేవియర్స్‌ పాఠశాలలో ప్రీప్రైమరీ విద్యార్థులు ఆట వస్తువులతో ప్రతిభా ప్రదర్శన చేపట్టినట్లు చైర్మన్‌ నరసింహారావు గురువారం తెలిపారు. పిల్లల్లోని నైపుణ్యాన్ని బయటకు తీసేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ లతా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీసీని కలిసిన విద్యార్థి సంఘం నాయకులు



వీసీకి ఆహ్వానపత్రిక అందజేస్తున్న నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించే సేవాలాల్‌ మహరాజ్‌ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ తెయూ గిరిజన శక్తి విద్యార్థి సంఘం నాయకులు వీసీ యాదగిరిరావును గురువారం కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనురాథోడ్‌, నాయకులు రాజు నాయక్‌, లక్ష్మణ్‌, మోహన్‌, సాగర్‌నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్మార్ట్‌ లివింగ్‌ ప్రోగ్రాం



బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్‌ రూరల్‌: నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న శ్రీచైతన్య బ్రాంచ్‌–2 పాఠశాలలో గురువారం స్మార్ట్‌ లివింగ్‌ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో జరుగుతున్న విద్య, కార్యక్రమాల గూర్చి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం శ్రీధర్‌, శ్రీవిద్య, ఏజీఎం సతీశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌ రామకృష్ణ చౌదరి, ఏసీవో మహిపాల్‌రెడ్డి, అకాడమిక్‌ డీన్‌ సుంకరి రాజ్‌కుమార్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిమెంట్‌ బెంచీల వితరణ



గ్రామస్తులతో హైమద్‌

జక్రాన్‌పల్లి: మండలంలోని చింతలూర్‌ గ్రామానికి చెందిన హైమద్‌ తన తండ్రి సాదుల్లా మీరసాబ్‌ జ్ఞాపకార్థంగా 40 సిమెంట్‌ బెంచీలను గ్రామ వీడీసీ సభ్యులకు వితరణగా అందజేశారు. దీంతో గ్రామస్తులు ప్రజల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో సిమెంట్‌ బెంచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కొలిప్యాక్‌ సొసైటీ చైర్మన్‌ నాగుల శ్రీనివాస్‌, తిరుపతిరెడ్డి, రాజేశ్వర్‌, ప్రదీప్‌, లింబాద్రి, బాలకృష్ణ, వెంకట్‌రెడ్డి, గంగాధర్‌, గంగారాం పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

నవీపేట: మండల కేంద్రంతో పాటు మండలంలోని నాగేపూర్‌లో చైల్డ్‌ ఫండ్‌ ఇండియా ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లింక్‌ వర్కర్‌ వడ్డె రవి, డీఆర్పీ సుధాకర్‌, సూపర్‌వైజర్‌ రజిత యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

శివాజీ జీవితం స్ఫూర్తిదాయకం

- యువత దేశభక్తిని అలవర్చుకోవాలి
- ఆర్‌ఎస్‌ఎస్‌ తెలంగాణ ప్రాంత సహ సేవ ప్రముఖ్‌ బలవత్రి గణేశ్‌



కార్యక్రమంలో మాట్లాడుతున్న గణేశ్‌



తెయూ క్యాంపస్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు

తెయూ(డిచ్‌పల్లి): మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని ఆర్‌ఎస్‌ఎస్‌ తెలంగాణ ప్రాంత సహ సేవ ప్రముఖ్‌ బలవత్రి గణేశ్‌ అన్నారు. శివాజీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ యూనివర్సిటీ శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి క్యాంపస్‌లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా హాజరైన బలవత్రి గణేశ్‌ మాట్లాడుతూ.. తన పరాక్రమంతో మొఘలులకు ముచ్చెమటలు పట్టించి అఖండ భారతానికి పునాదులు వేసిన భారతమాత ముద్దుబిడ్డ శివాజీ అని అన్నారు. కొందరు కుహనా మేధావులు శివాజీ వాస్తవ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారిపై జాగరూకతతో మెలగాలని సూచించారు. అసిస్టెంట్‌ ప్రొఫెసర్‌ సీహెచ్‌ నర్సయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు శివాజీని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో సనాతన ధర్మాన్ని, భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బి శివ, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు సమీర్‌, మనోజ్‌, అక్షయ్‌, అశోక్‌, విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పుడు హామీలతో కాంగ్రెస్‌ మోసం





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్‌, పాల్గొన్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు

- అర్బన్‌ ఎమ్మెల్యే ధన్‌పాల్‌ సూర్యనారాయణ గుప్తా

సుభాష్‌నగర్‌: రాష్ట్రంలో దొంగలు పడ్డ విధంగా కాంగ్రెస్‌ ప్రభుత్వం తీరు ఉందని, ఆచరణ సాధ్యం కాని 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి గెలిచిందని అర్బన్‌ ఎమ్మెల్యే ధన్‌పాల్‌ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నగరంలోని పాటిదర్‌ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రైవేట్‌ ఉపాధ్యాయ, పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇస్తామన్న నిరుద్యోగ భృతి రూ. మూడు వేలు, లక్ష ఉద్యోగాలు ఇవ్వకపోగా ఇప్పుడున్న కాంగ్రెస్‌ ప్రభుత్వం అదనంగా ఇచ్చిన హామీలో భాగంగా నిరుద్యోగ భృతిని రూ. మూడు వేల నుంచి రూ. నాలుగు వేలకు పెంచుతామని, 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ చేయలేదని మండిపడ్డారు. విద్యార్థులకు ఫ్రీ స్కూటీలు ఇస్తా అని ఇవ్వకపోగా, చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ కూడా అమలు కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. 317 జీవో విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు విసిగిపోయారని, ఇలా పలు రకాల సమస్యలు ఉన్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నించే గొంతుకలై సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడానికి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమరయ్యని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్‌, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్‌ కులాచారి, శ్రీనివాస్‌, లక్ష్మీనారాయణ, కొండ ఆశన్న, రణదీశ్‌, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తాం



పీసీసీ చీఫ్‌తో ఆస్పత్రి బృందం సభ్యులు

నిజామాబాద్‌ సిటీ: జిల్లా కేంద్రంలో త్వరలో ఏర్పాటు చేయనున్న వెల్‌నెస్‌ హాస్పిటల్‌ ద్వారా పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని ఆస్పత్రి బృందం సభ్యులు పేర్కొన్నారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆయన నివాసంలో యూత్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు విపుల్‌గౌడ్‌, వెల్‌నెస్‌ హాస్పిటల్స్‌ బృందం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. హైదరాబాద్‌లో ఈ ఆస్పత్రి కొనసాగుతోందని త్వరలో మరో బ్రాంచ్‌ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తక్కువ ఫీజుతో పేదలకు నాణ్యమైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. హాస్పిటల్‌ ప్రెసిడెంట్‌ బోదు అశోక్‌ కుమార్‌, జనరల్‌ మేనేజర్‌ ఎం రాజేశ్‌, మేనేజింగ్‌ డైరెక్టర్లు తాళ్ల సుమన్‌గౌడ్‌, అసద్‌ ఖాన్‌, వివేకానంద రెడ్డి తదితరులు ఉన్నారు.

త్వరలో పాఠశాలను సందర్శిస్తా

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌ గౌడ్‌



టీపీసీసీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న పాఠశాల ప్రతినిధులు

ఖలీల్‌వాడి: తాను చదివిన జిల్లా కేంద్రంలోని నిర్మల హృదయ పాఠశాలను త్వరలో సందర్శిస్తానని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ అన్నారు. గురువారం నగరంలోని ప్రగతినగర్‌లోని ఆయన నివాసంలో నిర్మల హృదయ పాఠశాల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తాను చదివిన పాఠశాలను త్వరలోనే సందర్శిస్తానని, పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. టీపీసీసీ లీగల్‌ సెల్‌ రాష్ట్ర కన్వీనర్‌ దయాకర్‌ గౌడ్‌, కరస్పాండెంట్‌ యు నిర్మల, రెవరెండ్‌ సిస్టర్‌ సరిత సింగారెడ్డి, ప్రైమరీ ఇన్‌చార్జి రెవరెండ్‌ సిస్టర్‌ సురేఖ, ఉపాధ్యాయులు అనిత, జ్యోతి, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్‌ జయంతి



భోగ్‌బండార్‌లో పాల్గొన్న డీటీడీవో నాగోరావు

సిరికొండ: మండల కేంద్రంలోని బంజారా భవనంలో సేవాలాల్‌ మహరాజ్‌ జయంతి వేడుకలను అధికారికంగా గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగోరావు పాల్గొని సేవాలాల్‌ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. భోగ్‌బండార్‌లో పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై ఎల్‌ రామ్‌, డీసీసీ కార్యదర్శి చందర్‌నాయక్‌, నాయకులు బాల్‌రాజ్‌ నాయక్‌, బాలకిషన్‌, శివరాం, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం భోజరాం, తిరుపతి, గణేశ్‌, లక్ష్మణ్‌, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ అధికారుల పొలం బాట

నవీపేట: మండలంలోని జన్నెపల్లిలో ట్రాన్స్‌కో అధికారులు గురువారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ట్రాన్స్‌కో డీఈ రమేశ్‌ ట్రాన్స్‌ఫార్మర్‌ లైన్‌ సర్వీస్‌ దగ్గర పాటించాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కెపాసిటర్‌ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి



మాట్లాడుతున్న డీఈవో అశోక్‌

సిరికొండ: పదో తరగతి విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని డీఈవో అశోక్‌ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మండలంలోని అన్ని హైస్కూళ్లకు చెందిన పదో తరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు అత్యధిక మార్కులు సాధించాలన్నారు. ఈ ఏడాది నుంచి ఫలితాల్లో గ్రేడ్‌లు ఉండవని, కేవలం మార్కులు మాత్రమే ఉంటాయని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించి ట్రిపుల్‌ ఐటీలో సీట్లు సాధించాలన్నారు. పదో తరగతి అనంతరం ఉన్నత విద్యలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో 532 పాఠశాలలకు చెందిన 22,855 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. 142 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిరికొండ, జక్రాన్‌పల్లి ఎంఈవోలు రాములు, శ్రీనివాస్‌, డీటీఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు బాలయ్య, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మోజీరాం, హెచ్‌ఎం గడ్డం రాజేశ్‌రెడ్డి, పీజీ హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో రుద్రూర్‌ విద్యార్థుల ప్రతిభ



రుద్రూర్‌: సిద్దిపేటలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా సాంస్కృతిక పోటీల్లో రుద్రూర్‌ వ్యవసాయ పాలిటెక్నిక్‌ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందడంతో పాటు ఓవరాల్‌ చాంపియన్‌గా నిలిచారని అసిస్టెంట్‌ ప్రొఫెసర్‌ మంజు భార్గవి వెల్లడించారు. క్రీడల్లో ప్రతిభ చూపి చాంపియన్‌గా నిలిచిన విద్యార్థులను వ్యవసాయ పాలిటెక్నిక్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ టి అంజయ్య గురువారం అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాదారులకు న్యాయం జరిగేలా చూస్తా



పట్టాదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

- రూరల్‌ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ: సిరికొండ పరిధిలోని సర్వే నంబర్‌ 532లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు తగిన న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సీపీఐఎంల్‌ మాస్‌లైన్‌ పార్టీ ఆధ్వర్యంలో పట్టాదారులు ఎమ్మెల్యేను జిల్లా కేంద్రంలో గురువారం కలిశారు. పార్టీ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్‌ మాట్లాడుతూ.. ప్రభుత్వం పట్టాలు ఇచ్చినా అటవీ అధికారులు భూములు సాగు చేసుకోనీయకుండా పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. హైకోర్టులో కేసు, తీర్పు, భూముల జాయింట్‌ సర్వే తదితర విషయాలను వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. నాయకులు రామకృష్ణ, రమేశ్‌, బాబన్న, దామోదర్‌, అనీస్‌, కిశోర్‌, పట్టాదారులు పాల్గొన్నారు.

యుద్ధభేరిని విజయవంతం చేయండి

రుద్రూర్‌: సీపీఎస్‌, యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ వచ్చే నెల రెండున హైదరాబాద్‌లో నిర్వహించే యుద్ధ బేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ స్కీం ఎంప్లాయీస్‌ యూనియన్‌ జిల్లా అధ్యక్షుడు కత్తి విక్రమ్‌సింగ్‌ కోరారు. కోటగిరి, రుద్రూర్‌, బోధన్‌, మోస్రా, చందూర్‌ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్‌ కళాశాలల్లో, రుద్రూర్‌ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో యుద్ధభేరి మహాధర్నా గోడ ప్రతులను గురువారం ఆవిష్కరించారు. దేవళ్ల గోపాల్‌, రాములు, శ్రీనివాస్‌, రవితేజ, సంగీత, లత, సునీత, షేక్‌ ఈసా, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్‌	89,700	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్‌	82,710	– నిజామాబాద్‌ బిజినెస్‌	

మాంసం ధరలు

చికెన్‌	ధరలు (కిలోకు)	డ్రెస్డ్‌	160
		లైవ్‌	100
స్కిన్‌లెస్‌	180	మటన్‌	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్‌	రిటైల్‌		హోల్‌సేల్‌	రిటైల్‌
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	80	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
జీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్‌	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	110
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్‌

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్‌



ఉషా ప్రసాద్‌ మల్టీప్లెక్స్‌ (గీతా ఏషియన్‌)

స్క్రీన్‌-1	జాబిలమ్మ నీకు అంత కోపమా -11.00, 1.40, 7.30 రిటర్న్‌ ఆఫ్‌ది డ్రాగన్‌-4.30, 10.20
స్క్రీన్‌-2	ఛావా(హిందీ)-11.00,1.40,4.40, 7.30, 10.20
స్క్రీన్‌-3	తండేల్‌(తెలుగు)-1.45, 4.40, 7.30 బాపు(తెలుగు)-10.30

పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (వేణు మాల్‌)

స్క్రీన్‌-1	రిటర్న్‌ ఆఫ్‌ది డ్రాగన్‌(తెలుగు)-10.15, 4.00, 7.10, 10.20 బాపు(తెలుగు)-1.25
స్క్రీన్‌-2	ఛావా(హిందీ)-10.00, 7.20, 10.40 రిటర్న్‌ ఆఫ్‌ది డ్రాగన్‌(తెలుగు)-1.20 జాబిలమ్మ నీకు అంత కోపమా -4.30
స్క్రీన్‌-3	జాబిలమ్మ నీకు అంత కోపమా-10.30 ఛావా(హిందీ)-1.20 తండేల్‌(తెలుగు)-4.40, 10.20 బాపు(తెలుగు)-7.45
స్క్రీన్‌-4	ది డెవిల్స్‌ చైర్‌(తెలుగు)-11.30 రామం రాఘవం(తెలుగు)-1.45 ఛావా(హిందీ)-4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40 జాబిలమ్మ నీకు అంత కోపమా-10.40
లలితామహల్‌	తండేల్‌(తెలుగు)
దేవి	జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-11.15, 6.15 రిటర్న్‌ ఆఫ్‌ది డ్రాగన్‌(తెలుగు)-2.15, 9.15
నటరాజ్‌	ఛావా(హిందీ)
విజయ్‌	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

మెనూ ప్రకారం భోజనం అందించాలి



మోడల్‌ స్కూల్‌లో మధ్యాహ్న భోజన వివరాలను తెలుసుకుంటున్న అధికారులు

డిచ్‌పల్లి: మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వంట గది, మెస్‌హాల్‌ పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి యోహాన్‌ సూచించారు. కలెక్టర్‌ ఆదేశాల మేరకు గురువారం మండల ప్రత్యేకాధికారి యోహాన్‌ ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మోడల్‌ స్కూల్‌, కాలేజ్‌, కేజీబీవీలను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేసవి ప్రారంభమవుతున్న నేపథ్యంలో కేజీబీవీ, మోడల్‌ పాఠశాలల్లో తాగు నీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయాలని స్పెషల్‌ ఆఫీసర్‌ స్వప్న, ప్రిన్సిపాల్‌ దశరథ్‌ను ఆదేశించారు. ఆయన వెంట అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.



రామడుగులో భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్‌

రామడుగులో..

ధర్పల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్‌ మాలతి సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని రామడుగు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. వంటగది, వంట సరుకులను పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. వంట సరుకుల విషయంలో ఎప్పటికప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు.

ఘనంగా బోనాల ఊరేగింపు



ఎడపల్లి: మండలంలోని జైతపూర్‌లో గ్రామస్తులు గ్రామదేవతలకు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు బోనాలను ఊరేగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో పంటలు బాగా పండాలని, ప్రజలు బాగుండాలని ప్రతి ఏడాది పూజలు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



సంప్రదాయ గిరిజన వేషధారణలో విద్యార్థినులు

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు చేసి అలరించారు. తెలంగాణ జానపద గేయాలు, లంబాడ వేషధారణ నృత్యాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గడ్డం రాజేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్‌)
94920 10949 (బోధన్‌, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్‌)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్‌ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్‌ సి. ప్రభాకర్‌ ACO : 9010585333
నిజామాబాద్‌ అర్బన్‌ & రూరల్‌ జి. రాంనాథ్‌ : 9849180084
బాల్కొండ ప్రదీప్‌ : 7893150102
బోధన్‌ ఎ.శివ : 9848956776
టోల్‌ ఫ్రీ నెం. 1800 425 9899